रजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

विधायी ... अनुभाग
राजभाषा खण्ड
प्रा. सं. ..........
तारीख..........

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येस्ठा, भं १९२३ शक | खंड १२ |
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, బ. 1923 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh, Shu 1922 Saka*

The Translation in Telugu of the following, namely :-

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1940 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శు. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్సు) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్‌ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొఫెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సంఘ ప్రయోజనములకు భూముల రాజ్య అధ్యార్జనల (శాసనమాన్యమొనర్పు) చట్టము, 1954

## (1954 లోని 23వ చట్టము)

**సంఘ ప్రయోజనములకు కొన్ని రాజ్య ప్రభుత్వములచే భూమి అధ్యార్జన చట్టము, 1894 (1894 లోని 1వ చట్టము) క్రింద చేయబడిన భూముల అధ్యార్జనను, దానికి సంబంధించి చేయబడిన ఉత్తరువులను, జరిపిన చర్యలను శాసనమాన్యమొనర్పుటకైన చట్టము.**

(30 ఏప్రిల్, 1954)

పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. ఈ చట్టమును సంఘ ప్రయోజనములకు భూముల రాజ్య అధ్యార్జనల (శాసనమాన్యమొనర్పు) చట్టము, 1954 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము.

2. సంవిధాన ప్రారంభముతో మొదలుకొని సంవిధానము యొక్క 258వ అనుచ్ఛేదములోని ఖండము (1) ననుసరించి సంఘ ప్రయోజనములకై భూమిని అధ్యార్జన చేయుటకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వపు కృత్యములు రాజ్య ప్రభుత్వమునకు అప్పగింపబడిన దినముతో అంతమైన కాలావధిలో ఎప్పుడైనను ఏ రాజ్య ప్రభుత్వముచేనైనను, భూమి అధ్యార్జన చట్టము, 1894 (1894 లోని 1వ చట్టము) క్రింద వ్యవహరించుచుగాని, వ్యవహరించునట్లు తాత్పర్యితమగునట్లు గాని, సంఘ ప్రయోజనములకై చేసిన ప్రతి భూమి అధ్యార్జనయు, సదరు కాలావధిలో అట్టి ప్రయోజనములకై భూమిని అధ్యార్జనచేయు సందర్భములో జరిపిన ప్రతి చర్య మరియు ఇచ్చిన ప్రతి ఉత్తరువు, ఆ కాలావధిలో రాజ్య ప్రభుత్వమునకు కేంద్ర ప్రభుత్వము యొక్క కృత్యములు తగురీతిని అప్పగింపబడియుండినచో శాసనమాన్యమైయుండినట్లును, ఎల్లప్పుడును అట్లే శాసనమాన్యమైయుండినట్లును భావింపబడవలెను, సదరు కాలావధిలో చేయబడిన ఏదేని భూమి అధ్యార్జనకు సంబంధించి సదరు చట్టము క్రింద ఎవరేని ప్రాధికారిచే అట్లు చేయబడిన అధ్యార్జన, జరుపబడిన చర్య మరియు చేయబడిన ఉత్తరువు ఏదియు అధ్యార్జన చేసినపుడు గాని చర్య జరిపినపుడు గాని ఉత్తరువు ఇచ్చినపుడు గాని, కేవలము రాజ్య ప్రభుత్వమునకు కేంద్ర ప్రభుత్వము యొక్క కృత్యములు తగురీతిని అప్పగించబడలేదను కారణముగ ఆక్షేపింపబడరాదు. — కొన్ని భూముల అధ్యార్జనలను, వాటికి సంబంధించిన ఉత్తరువులను, చర్యలను శాసనమాన్యమొనర్పుట.